# మీలాంటి ఒకరు




"ఏమో. . . అది వాళ్ళకే తెలియాలి. లేకపోతే ఆ పైనున్న భగవంతుడికి తెలియాలి!" అన్నది కళ్ళు సగం మూసుకొని.

"మా శారద మాత్రం ఒప్పుకోలేదు!" అన్నాను గిల్టీగా నేను.

"హార్ట్ పేషెంటు గదా మీరు?" సరస్వతి నవ్వింది.

"అవ్వవచ్చు. అందువలననే!"

చల్లటి గాలి కారునే ఊపేస్తున్నట్లుగా మా మీదగా వెళ్ళిపోయింది. సైడ్‌గ్లాసెస్ క్లోజ్ చేద్దామా అనిపించింది.

"ఆమె ఒప్పుకుంటే మీరు మీ ప్రాణాన్ని పణంగా పెట్టైనా తాగుతారా?" అన్నది నా వంక ఆసక్తిగా చూస్తూ.

రెండు క్షణాలు పెదిమలు కొరుక్కున్నాను. "నిజమే. తాగకపోవచ్చు!"

"లేదురా, సత్యం. . . తాగందే హార్ట్ గట్టి పడదు. నా మాట నమ్ము. ఆ వాళ్ళ మాటలు నమ్మి మోసపోకు!" శేఖరం నవ్వాడు.

గుక్క తిప్పుకోలేనట్లుగా సరస్వతి నవ్వుతూంది.

శేఖరం బాగా వెనక్కు తిరిగి, సరస్వతి వైపే చూస్తూ, "చెప్పండి, సరస్వతిగారూ! భారతదేశంలో ఆడవాళ్ళ మాటలు నమ్మి బాగుపడ్డ మగవాడు ఒక్కడైనా ఉన్నాడా?" అన్నాడు.

నాకు కొంతవరకూ వాడి ఫామిలీ లైఫ్ తెలుసు. ఆమె బ్రతికి ఉన్న కాలంలో చాలా తక్కువ రోజులు మాత్రమే అతడు దాంపత్య జీవితాన్ని గడిపింది.

మధ్య వేలితో ఆమె తల గోక్కుంటూ "సమాధానం నిజంగా మీకు కావాలా?" అన్నది కళ్ళు చికిలించి చూస్తూ.

"సమాధానం నాకు తెలుసు. కానీ, మీరు ఎలా చెబుతారోనని!"

"అయితే, నేను చెప్పను. నేను ఎలా చెప్పినా మీకు పార్షియల్‌గానే కనబడుతుంది. మీరు మగవారు గదా!"

నాకు నవ్వాగలేదు.

"సైకాలజీ అంటే మీరు ఎందుకు ఇష్టపడ్డారు?" అడిగాను.

"జస్ట్ క్యూరియాసిటీ సేక్!" సీటుమీద వెనక్కు జారుతూ ఆమె

# తెనుగు పాట

తేనె వానలు కురిసేలా
తనువులు పులకించేలా
పాడవోయి విశ్వమానవా
తెనుగు నగారాల పాట

జాను తెనుగు పలుకులలో
నవరస సంగతులు గలవు
తెనుగు భావ కవితలలో
నవయుగ మధురిమలు గలవు
పరవశించి పాడవోయి
తెలుగుల గారాల గీతి

తెనుగు కవన బంధములో
సుధలు గుబాళించును
తెనుగు గాన మధురిమలో
గంధర్వులె పరవశించు
గొంతు విప్పి పాడవోయి
తెలుగుల గాంధర్వగీతి.

— భైరవరసు

---

వంక సాభిప్రాయంగా చూశాను.

"మీరు హైదరాబాదు ఎందుకు వెళ్ళారో తెలుసుకోవచ్చా" శేఖరం అడిగాడు.

ఆకాశాన్ని మబ్బులు పూర్తిగా కమ్మి వేసినాయి. చల్లటి గాలి రయ్యిన వీస్తున్నది. దిండిగల్ ఎయిర్‌ఫోర్స్ ఏకాడమీ ఎత్తైన, పొడుగైన భవంతులకు దాటాం.

చిన్నగా జల్లు ప్రారంభమయింది.

రోడ్డు చాలా ఇరుకుగా ఉన్నది. అంతకు మించి వంకర టింకర్లు. రోడ్డుకు అటూ ఇటూ గుబుర్లు గుబుర్లుగా చెట్లు. ముందు ఏమొస్తున్నదీకూడా హారన్ వినబడితే గానీ తెలుసుకోవటం కష్టం. అంతా అడవి ప్రదేశం. ఎక్కువగా బీడీఆకుల చెట్లు, పొదలు, తుప్పలు.

రామం వైపర్సను ఆన్ చేశాడు.

"ఎంత అదృష్టవంతురాలిని!" అన్నది సరస్వతి గుండెల మీద చేయి వేసుకుంటూ. "చూశారా, వాన ఎలా కురుస్తున్నదో!"

"ఇంతకీ మీరు హైదరాబాద్‌కి ఒంటరిగా ఎందుకు వచ్చారో చెప్పనే లేదు!"

"ఓ లాయర్ మిత్రుణ్ణి కన్సల్ట్ చేద్దామని!"

"ఏ విషయంలో!" ఉత్సుకతతో నేనే అడిగాను.

"డైవోర్స్‌కు ప్రయత్నిస్తున్నాను!"

ముగ్గురం విభ్రాంతిగా ఆమె వంక చూచాం.

వాన విసురుకు రోడ్డుతోబాటు కారు కూడా మెలికలు తిరిగిపోతున్నట్లుగా అనిపించింది.

"మీకేనా?"

"ఏం లేక?"

మా అందరి నడుమా నిశ్శబ్దం రాజ్యం చేస్తోంది.

ఆ నిశ్శబ్దమనే పెద్ద కాగితాన్ని బరబరా చించి వేస్తున్నట్లుగా వానజల్లు పడుతూంది. డోర్ గ్లాసెస్ మూసినా కనబడని సన్నని తుంపర మా మీద పడుతున్నట్లే ఉన్నది. చలికూడా వేస్తోంది.

మౌనాన్ని భంగపరుస్తూ నేనే నోరు విప్పాను.

"మీ నిర్ణయం మాకు వింతగానే తోస్తోంది. అఫ్‌కోర్స్, మీ కభ్యంతరం లేకపోతే వివరిస్తారా?"

ఆమె వెనక్కు వాలి ఉన్నది. కళ్ళార్పకుండా శూన్యంలోకి చూస్తున్నట్లుగా చూస్తున్నది.

"ఏమో. . . అలా ఇవ్వాలనిపించింది. అంతే!" ఆమె కంఠంలో నిరాశ స్పష్టంగా ధ్వనిస్తోంది.

"సారీ! ప్రెస్ చేయను!"

ఆమెకు చెప్పటం ఇష్టం లేదన్న మాట.

"పెద్ద కారణం ఏమీ లేదు. విడిపోవా లనిపించింది. ఆయన పద్ధతులు నాకు నచ్చలేదు!"

"ఆయన మీ స్వేచ్ఛకు అడ్డు వస్తున్నారా?" శేఖరం వెనక్కు తిరిగి చికిలించి చూస్తూ అడిగాడు.

"అంటే?" ఆమె చటుక్కున ముందుకు వంగి "మీ అనుమానాన్ని క్లియర్‌గా చెప్పండి!" అన్నది.

శేఖరం తడబడటం నేను గమనించాను.

నేను కల్పించుకుంటూ, "వాడి ఉద్దేశ్యం ఏమీ లేదు. స్త్రీ, పురుషుడు— ఇందాక అనుకున్నాం చూడండి. పురుషుడు స్త్రీని పైకి రానీయకుండా అధః పాతాళానికి తొక్కుతున్నాడని. అలాంటి కారణమా అని?" అన్నాను.

"నో నో. ఆయన తాగుతారు. నేను వద్దంటాను!"

"సో! ఏ సిల్లీ రీజన్!" రామం చిన్నగా నవ్వాడు.

"అఫ్‌కోర్స్! నాకు పెద్ద కారణమే అది!"

"క్షమించాలి. నేను కరెక్ట్ అయితే ఆయన తాగుతున్నారని కాదు, మీరు వద్దన్నా తాగుతున్నా రనేదే మీ కోపం!"

"నాట్ దట్!" అటూ ఇటూ అసీజీగా కదిలింది సరస్వతి. నాకు దగ్గరగానే కూర్చున్నదేమో—ఆమె అలా కదిలినప్పుడు ఆమె చీరె కుచ్చెళ్ళు నా కాళ్ళకు తగిలి నాయి. "ఏ స్త్రీ తన భర్త చావును తన చావుకంటే ముందుగా కోరుకోదు. నేనూ అంతే!" అంటూ వెనక్కు తాపీగా వాలింది.

"నో. . . నో. . . నో. . . తాగినంత మాత్రాన మనిషి చచ్చిపోయేటట్లయితే ఈ భారతదేశంలో పుట్టుకల కంటే చావులే ఎక్కువగా ఉండేవి. ఐ కాంట్ ఎగ్రీ విత్ యూ." శేఖరం గట్టిగా వాదిస్తున్నట్లుగా అన్నాడు.

"పోనీయండి. వదిలి వేయండి ఆ విషయం. ఆయన పద్ధతులు నాకు నచ్చలేదు. రోజూ ఆయనతో వాగ్వివాదం పెట్టుకొని మనస్సు పాడు చేసుకునేదాని కంటే, ఇదే మంచి పద్ధతి అనిపించింది!" అంటూ తేలికగా నవ్వేసింది. "ఫర్‌గెట్! ఎబౌటిట్." అంతటితో ఆ విషయం ఆపేద్దాం అన్నట్లుగా అన్నది.

వాన జోరు ఎక్కువయింది. బీడీ ఆకులచెట్లు ఒక దానిమీదకు ఒకటి ఒరిగిపోతున్నాయి. అంతా నీరు . . . నీరు . . . నీరు . . .

చీకటి.

రామం కారును స్లోచేసి రోడ్డు పక్కకు తీసి ఆపుచేశాడు. "ఇక నడప లేనురా, బాబులూ! కాస్త ఈ వాన ఉధృతం తగ్గితేనేగాని కుదరదు!"

నిజమే. పదడుగుల ముందు ఏమున్నదో అన్నాడు.

కూడా కనబడడం లేదు. అటువంటప్పుడు రిస్క్ తీసుకుని, పెద్ద పని ఉన్నవాళ్ళలా త్వరపడిపోయేదానికంటే అక్కడ ఆగడమే మంచిది.

తరవాత ఏమున్నా అయితే ఈ అడవిలో రక్షించే దిక్కెవరు?

నలుగురం ముడుచుకు కూర్చుని, కనబడీ కనబడని బయటి ప్రపంచంలోకి కళ్ళు చించుకుని చూస్తున్నాం.

ఇది తుఫానా?

"పొరపాటు చేశాం. బాటిల్స్ వెనక పెట్టకుండా ఉన్నట్లయితే ఇంత చలిని ఇప్పుడు అనుభవించవలసిన అవసరం ఉండేది కాదు!" అన్నాడు, చిన్నగా తనలో తనే అనుకుంటున్నట్లుగా శేఖరం.

ఓ పరాయి ఆడకూతురు ముందు అలా అనడం నాకు చిన్నతనమే అనిపించింది.

మేం పక్కా తాగుబోతులగాళ్ళం అని ఆమె అనుకోవటం నాకు మనస్కరించలేదు.

ఆమె చదువుకున్న మనిషే!

రామం నవ్వి, "ఈ చలికయితే కాచుకోగలిగేదేమో గాని, ఆ తరవాత నేను కారును మాత్రం నడిపే వాడిని కాదు. నా ప్రిన్సిపుల్ నీకు తెలుసుగదా — ఈ సీటులో ఎప్పుడూ మత్తుతో కూర్చో లేదు!" అన్నాడు.

"ఐ ఎప్రిషియేట్!" అన్నది సరస్వతి కల్పించుకొని. "ఎందుకంటే— కారులో ఎప్పుడూ మీరు ఒక్కరే ఉండరు. తాగిన మీరు ఎలా పోయినా ఎవరికీ ఇబ్బంది ఉండదు. కాని, మరికొన్ని ప్రాణాల్ని కూడా మీ చేతిలో గాలిలో దీపంలా పెట్టేస్తే!" ఫక్కున నవ్వింది.

ఆమె నవ్వుల తరంగాలు వాళ్ళమీద మత్తును జల్లులా వెదజల్లుతున్నాయి.

శేఖరం వెనక్కు తిరిగి నవ్వుతూ "సరస్వతిగారూ! ఏమీ అనుకోనూ అంటే ఒక్క మాట!' అన్నాడు.

"చెప్పండి!" అన్నది ముందుకు వంగుతూ.

"మమ్మల్ని అపార్థం చేసుకోవద్దు!" నసుగుతున్నట్లుగా అన్నాడు.

"నేను చాలా ప్లెయిన్ మనిషిని!" అన్నది కళ్ళతోనే నవ్వుతూ.

ఒక్క క్షణం తటపటాయిస్తున్నట్లుగా ఆగి, "మీరూ నిజాంసాగర్ వచ్చేయకూడదూ? సాయంత్రం తిరిగి వస్తున్నప్పుడు మెదక్‌లో డ్రాప్ అవుదురు గాని!" అన్నాడు.

అలా అని ఆశగా ఆమె ముఖంలోకి చూశాడు.

నేను కాస్త ఇబ్బందిగా కళ్ళు చిట్లించాను.

"థాంక్యూ. కాని, ఇంటికి వెళ్ళాలి!"

రామం వెనక్కు తిరిగి ఆమె ముఖంలోకి చూస్తూ, "మాకూ ఇంటి దగ్గర పనులేం లేక ఇలా బయలుదేరలేదు. కాస్త రిలాక్స్ అవుదామని. అంతేకాదు" అంటూ పెదిమలు తడి చేసుకునేందుకు అన్నట్లుగా ఒక్క క్షణం ఆగాడు. "మాకు

తెలుసో. తెలియదో మా దగ్గరున్న డబ్బును నిండు వెండి రూపాయల్లా మార్చి ఇంటిముందు వెదజల్లుతూ కూర్చున్నా రెండు మూడు తరాల వరకూ తరగదు!'' అన్నాడు.

నేను వాడి ముఖంలోకి చూచాను. వాడి కళ్ళు ఆమెను తాగేస్తున్నట్లుగా చూస్తున్నాయి.

''సో. . .'' అతడు ముఖంలోకి తరిచి చూస్తున్నట్లుగా చూస్తూ, ''మీ డబ్బును చూసి రమ్మంటారా?'' అని అడిగింది.

''సారీ! అది కాదు నా ఉద్దేశ్యం. మేం ఎలాగూ వెళుతున్నాం. మీరూ చదువుకున్నవారే. సరదాగా గడిపేద్దాం. అంతే. ఆఫ్టరాల్ టెన్ అవర్స్!''

మూతిని సున్నాలా చుట్టి పెదాల మీద మధ్యవేలితో కొట్టుకో సాగింది సరస్వతి, ఏదో ఆలోచిస్తున్నట్లుగా.

''నేను తాగినవాళ్ళతో మాట్లాడ టానికి ఇష్టపడను!''

వాళ్ళ మాటల తీరు నాకు అసహ్యాన్నే కలిగించగా ఇబ్బందిగా అటూ ఇటూ కదిలాను. వాళ్ళు పైకి ఎక్కడెక్కడో చూస్తున్నా, వాళ్ళలో అంతర్గతంగా ఉన్న కోరిక నాకు స్పష్టంగా అర్థమౌతూనే ఉన్నది.

వాళ్ళుగాని, నేను గాని ఇలాంటి తప్పుడు పనులు ఎప్పుడూ చేయలేదని నేను అనను గాని, ఇలా సహాయం కావా లంటూ వచ్చిన స్త్రీని మాటల్లో ల్యూర్ చేసి, ఆమె అందాన్ని తమ కోరికల్లో ఇముడ్చుకోవాలనుకోవడం నా మనస్సుకు కొద్దిగా కష్టమే కలిగిస్తూంది.

నేను వాళ్ళను సర్దుబోయి, ఆమె ముందు వాళ్ళను ఫూల్స్ చేయటం, ఆ పైన వాళ్ళచేత ముఖం వాచేలా చివాట్లు తినడం తగని పని.

''మేం తాగమని ప్రామిస్ చేస్తేనో?'' రామం ఆత్రంగా అడిగాడు.

''మీరు తాగి సర్వం మరిచిపోదామని నిజాంసాగర్ బయలుదేరారు. అటువంటి మీరు అన్ని బాటిల్స్ తెచ్చుకొని ఎలా మానేస్తారు?'' ఎగతాళిగా నవ్వింది. ''నన్ను చూస్తూ మానేద్దామనుకుంటు న్నారా?''


నా తల సిగ్గుతో పాతాళానికి క్రుంగి పోతున్నట్లే అనిపించింది.

రామం, శేఖరం ఫక్కున నవ్వారు.

''అదే మాకు ఆనందం కలిగిస్తుందీ అనుకుంటే, అందుకు మీరు అంగీకరిస్తే అలా అనుకోవటంలో తప్పేమున్నది?'' రామం ఎక్కడో చూస్తూ అన్నాడు.

ఎంత దౌర్భాగ్యపు ఆలోచన! చాలా స్పష్టంగా చెప్పాడు రామం!

నాకు కనురెప్ప లెత్తి ఆమె ముఖం




లోకి చూడాలంటేనే భయంగా ఉన్నది. ఆమెలో కోపం కుతకుతలాడుతూ ఉండవచ్చు. ఆమెనుండి ఎలాంటి అవ మానకరమైన మాటలు వినవలసి వస్తుందో?

నా మనస్సు బాధతో అస్తవ్యస్తంగా పరుగులు తీస్తూంది.

కాని, నా అంచనా తప్పు అన్నట్లుగా ఆమె నవ్వింది.

''సరే! ముందు ఈ వాన తగ్గనీయండి. ఆపైన కారును ముందుకు నడవ నీయండి. ఇంకా మెదక్ రావటానికి చాలా దూరమున్నది. ఆలోచిద్దాం.''

''థాంక్యూ. . .థాంక్యూ!'' శేఖరం, రామం ఒకేసారి అన్నారు.

ఏవో భయంకరమైన క్షణాలను ఎదుర్కోవటానికి బిగదీసుకుని కూర్చు న్నట్లుగా కూర్చున్న ఆ ఇద్దరూ, ఆమె సమాధానంతో ఆ క్షణం దాటిపోగా తేలికపడిపోయినట్లుగా హాయిగా నవ్వు కుంటూ ముందు సీట్లో ముందుకు జారిపోయారు.

వేడెక్కినప్పుడు మంచు కరగడం తథ్యం.

''చూడండి, సరస్వతిగారూ! మీరు ఎమ్. ఎ. మీరే ఎమ్. ఎ. అయితే మీ వారు ఆపైనే అయి ఉండాలి. లేకపోతే కనీసం సమానంగా నైనా అయి ఉండాలి. అవునా? ఆ పైన నేను అను కోవటం మీకూ డబ్బుకు కొదవ లేదు. అలాంటి మీరు హైక్లాస్ సొసైటీ మనుష్యుల క్రిందే జమ. మరి మీ రెప్పుడూ తాగాలేదా?'' అడిగాడు రామం.

చటుక్కున తలఎత్తి ముందుకు చూచాను. రేర్‌వ్యూ మిర్రర్‌లో రామం కళ్ళు తాగినవాడి కళ్ళ లాగానే ఉన్నాయి.

''తాగటానికీ, సొసైటీకీ సంబంధం లేదు. హైక్లాస్ సొసైటీలో చిల్లర దొంగతనాలు చేసేవాళ్ళు లేరంటారా? మీ రనుకుంటున్నట్లుగా ఆడవాళ్ళు తాగటం హైక్లాస్ సొసైటీకే చెల్లిందీ అనుకుంటే, దొంగతనం లోక్లాస్ సొసైటీది. అవునా?''

''అఫ్‌కోర్స్!''

నాకు ముందుకు వంగి, ''సరస్వతి గారూ! ఆ వెధవల మాటలు పట్టించుకో బోకండి!'' అందామా అనిపించింది.

కానీ, ఆ వెధవ లిద్దరూ చాలా తేలిగ్గా, హాయిగా పగలబడి నవ్వుతున్నారట ఆమె మాటలకు.

''మీరు లా చదవాల్సింది!''

''చదవలేదని మీరెందుకనుకోవాలి?''

నాకు నోరే పెగల్లేదు.

వాన జోరు తగ్గు ముఖం పట్టింది. పదడుగుల ముందు ఏమున్నదీ కనబడని అరగంట క్రితపు వాతావరణం ఫర్లాంగు దూరం వరకూ కనబడేలా మారింది.

రామం జేబురుమాలు తీసి ఫ్రంట్ గ్లాస్ లోపల వైపున తుడిచాడు.

''పోదామా?''

''పదండి!''

''మెదక్‌లో ఆపను!''

''చూద్దాం!''

''మమ్మల్ని నిరాశపరచవద్దు!''

''ఒకరికి నిరాశే మరొకరికి ఆశ!''

''మాటల గారడీ వద్దు!'' రామం కారుని ముందుకు దూకించాడు.

చలో, సంకుచితత్వమో—ముగ్గురం ముడుచుకుపోయి కూర్చున్నాం. తడిసిన సైడ్‌గ్లాసెస్‌లోనుంచి బయట ప్రపంచం మాకేమీ కనబడటం లేదు.

ముందు గ్లాసుమీద దారి చూపించే టందుకు అన్నట్లుగా వైపర్స్ బరువుగా కదులుతున్నాయి.

ఒక్క క్షణం ఓరగా సరస్వతి ముఖం లోకి చూచాను. నిశ్చింతగా, నిర్భయంగా కూర్చున్న ఆ నిండైన విగ్రహం నన్ను ముగ్ధుణ్ణి చేసింది.

అయినా, ఆమె ఎలాంటిదో? ఎలాం టిదో కాకపోతే అంతధైర్యంగా, మా వాళ్ళు తమలోని విషపు కోరికలను బహిర్గతం చేసినా ఎలా కూర్చోగలుగుతుంది?

బాహ్యరూపం గౌరవాన్ని పెంచేలాగానే ఉన్న ఆమెలో అంతర్లీనమై ఉన్న ఆలోచనలు ఆమె మనః ప్రవర్తి మీద తప్పకుండా ప్రసరిస్తాయి.

ఏదైనా ఒకటే మాత్రం నిజం— ఆడది ఈ ప్రపంచంలో మరొకరికి అర్థం కాదు!

దూరంగా మెదక్ చర్చి టవర్ కనబడు తూంది. వాన పూర్తిగా ఆగిపోయింది. నల్లగా అలుముకున్న మబ్బులు ముక్క లయి అతి వేగంగా పడమరకు పరుగెడు తున్నాయి.

సైడ్‌గ్లాసెస్ మీద మంచుపొరల్లా అలుముకున్న నీటి తడి జారిపోయి, ఆరిపోగా స్పష్టంగా ప్రకృతిని చూడ గలుగుతున్నాం.

రోడ్డు పక్కన కాలువ వాననీటితో పొంగి పొరలుతూంది.

వైద్య విజ్ఞానం

# మతి మరుపు

**డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి**

"ఇందాక నేను దేనిని గురించి చెబుతున్నాను?" అని మతిమరుపు మాస్టారు మహీపతిరావు ప్రశ్నిస్తే కునికిపాట్లు పడే పిల్లలు ఏం జవాబు చెపుతారు, పాపం? ప్రొఫెసర్ పరధ్యానం పరాత్పరరావుగారు రైలు కదులుతూండగా రూపాయి నోటు సతీమణి చేతిలో పెట్టేసి రైల్వే పోర్టర్‌ను ముద్దెట్టుకొని గబుక్కున రైలెక్కేశాడట. ప్రొఫెసర్ పరాంకుశం సినిమాకు వెళదామని భార్యానూ, టిక్కెట్లు తీసుకోవటానికి లేడీస్టెనోనూ మతిమరుపుతో ఒక టైముకు రమ్మని, ఆ మాటే మరిచిపోయి ఆయన క్లబ్బుకు వెళ్ళినప్పుడు ఆయన పర్సనల్ రూమ్‌లోని రసవత్తర ఘట్టాన్ని చూడడానికి రెండు కళ్ళు చాలవు.

## జ్ఞాపకశక్తి

చూసినవి చూసినట్లూ, విన్నవి విన్నట్లూ, అనుభవించినవి అనుభవించినట్లూ మెదడులో రికార్డు చెయ్యటం జ్ఞాపకశక్తిలో మొదటి భాగం. ఈ కార్యానికి మెదడేకాకుండా జ్ఞానేంద్రియాలన్నీకూడా సక్రమంగా పని చేస్తూ ఉండాలి. ఇది ఫోటోగ్రాఫులు తీయటం లాంటిది. టేప్‌రికార్డ్ చెయ్యటం లాంటిది.

రికార్డు చేసిన విషయాలను పదిలపరచటం జ్ఞాపకశక్తిలో రెండవ భాగం. రికార్డ్ అయిన ఫోటోలను, టేపులనూ అవసరమైనప్పుడు వాడుకోవటానికి భద్రంగా దాచి ఉంచడం ఈ క్రియ ధ్యేయం.

దాచి ఉంచిన అనుభవాల జ్ఞాపకాల పరిమళాలను జాగ్రదవస్థలోకి మళ్ళీ తేవటం జ్ఞాపక శక్తిలో మూడవ భాగం. మెదడులో రికార్డ్ అయినది యథాతథంగా పునరుత్పత్తి చేయుటమే ఈ క్రియ విధి.

## మతిమరుపు

అన్ని విషయాలకు మల్లేనే జ్ఞాపకశక్తి విషయంలోకూడా లోకం వైవిధ్యంతో కూడినదే. కొందరు ఏకసంధాగ్రాహులు ఎదుటిమనిషి ఒక్కసారి పద్యం చదివితే చాలు, పొల్లు పోకుండా గుక్క తిప్పుకోకుండా అప్ప చెప్పేస్తారు. కొందరు రెండు సార్లు వింటే అప్పచెప్పగల ద్విసంధాగ్రాహులు. కొందరు పది సార్లు పట్టుబట్టి వల్లె వేసినా అప్ప జెప్పలేని సామాన్యులు.

కొందరు పాతికేళ్ళ నాటి ముచ్చట్లు కూడా కళ్ళకు కట్టేనట్లూ, పూస గుచ్చినట్లూ చెప్పగల మేధావులు. కొందరు నిన్నటి విషయాలనే సరిగా చెప్పలేని మందమతులు.

మనిషి తీరునుబట్టి ఇవి ఇలా ఉన్నప్పటికీ, మామూలు మనిషి సహజ జ్ఞాపకశక్తిని కోల్పోవటం ఒక్కొక్కప్పుడు జరగవచ్చు (అమ్నేసియా). మనిషి జ్ఞాపకశక్తిని సంపూర్ణంగానైనా కోల్పోవచ్చు; లేదా కొంత భాగాన్ని మాత్రమైనా కోల్పోవచ్చు. ఒక్కొక్కప్పుడు కొత్త అనుభవాలను రికార్డ్ చెయ్యటంలో గానీ, రికార్డ్ అయిన వాటిని పదిలపరచటంలో గానీ అవరోధం ఏర్పడవచ్చు. ఇటువంటి వారికి కొత్త విషయాలూ, ఇటీవలి సంగతులూ జ్ఞాపకం ఉండవు. కానీ, పాత అనుభవాలు జ్ఞాపకాలకు మాత్రం ఏమాత్రం అంతరాయం కలగదు. మెదడు జబ్బులలో మొదట ఏర్పడిన శక్తులు చివర దాకా ఉంటాయి. చిట్టచివర ఏర్పడినవి మొట్టమొదట పోతాయి. చిన్ననాటి పద్యాలు చక్కగా చెబుతారు. కానీ, ప్రస్తుత విషయాలకే మతిమరుపు.

మరి కొందరిలో కొత్త అనుభవాలు రికార్డ్ కావటానికి, పదిలపరచటానికి ఆటంకం ఉండదు. కానీ, పాత అనుభవాల జ్ఞాపకాలకు అంతరాయం కలుగుతుంది. ఇలాంటి వారికి ఇటీవలి విషయాలు జ్ఞాపకం ఉంటాయి. కానీ, పాత విషయాలు గుర్తు ఉండవు. తలకు దెబ్బలు తగిలి, అపస్మారకం అభిఘాతం వచ్చినప్పుడు ఇలా జరుగుతుంది.

కొందరికి ఎదుటివారు మాట్లాడిన మాటలు గుర్తు ఉండవు. వాక్కు కేంద్రానికి సంబంధించిన దోషాలలో ఇది సంభవిస్తుంది.

త్రాగుడు వ్యసనానికి బానిసలయిన వారిలో మెదడూ, నరాలూ బలహీనమైపోయి, ఇటీవలి సంఘటనలకు మతిమరుపు వచ్చేస్తుంది. కాస్సేపటి క్రితం జరిగిన విషయాలే గుర్తుండవు. ఆప్తుల పేర్లు కూడా మరిచిపోయే దుర్గతి సంప్రాప్తిస్తుంది. ఈ మతిమరుపు దౌర్బల్యాన్ని కప్పి పుచ్చుకోవటానికి లేనిపోని సంఘటనలనూ, విషయాలనూ కల్పించి కట్టుకథలు అల్లటం తటస్థిస్తుంది. అలాంటి వారి భావాలలోనూ, భాషలోనూ దేశకాలాల ఔచిత్యం ఉండదు.

కొన్ని నిద్ర మందులు (ఉ. బ్రోమైడ్లు), ఇతర ఔషధాల ప్రభావం వల్లకూడా జ్ఞాపకశక్తి దెబ్బ తినవచ్చు. కానీ, ఆ మందులు చాలిస్తే మళ్ళీ మామూలు స్థితి ఏర్పడే అవకాశం ఉంటుంది.

ఒక్కొక్కప్పుడు భయంకరమైన దృశ్యాలూ, విపరీతమైన శబ్దాలూ, తీరని అవమానం కలిగించే సంఘటనలూ, క్రోధావేశాలూ తాత్కాలికమైన మతి మరుపుకి దోహదం చెయ్యవచ్చు. మానసిక సంఘర్షణల వల్లకూడా మతిమరుపు సంభవించవచ్చు. హిస్టీరియాలోకూడా మతిమరుపు సహజమే. వాస్తవాన్ని ఎదుర్కోలేని వ్యక్తి రుచించని వాస్తవికతకు భిన్నమైన, ఆనంద దాయకమైన ఒక స్వాప్నిక వ్యక్తిత్వాన్ని ఊహించుకుని అనుకరించి, ద్వంద్వ వ్యక్తిత్వాన్ని (డబుల్ పెర్సనాలిటీ) కలిగి ఉండటం కూడా ఒక రకమైన హిస్టీరియాసుమండీ!

## సలహాలు

మతిమరుపుకి కారణాలు ఎన్నో ఉన్నాయని తెలుసుకున్నాక వాటి విషయం మరిచిపోవటం మంచిది. మెదడు ఆరోగ్యంగా ఉండాలన్నా, జ్ఞాపకశక్తి బాగా ఉండాలన్నా మన ఆహారంలో చాలినన్ని పిండిపదార్థాలూ, మాంసకృత్తులూ, బి–1 లాంటి విటమినులూ ఉండాలి. భావావేశాలూ, కోపతాపాలూ మన మీద విజయధ్వజం ఎత్తకుండా చూసుకోవాలి. మతిమరుపే మేధావులకూ, ప్రొఫెసర్లకూ కొండగుర్తని భావించి, వారిని అనుకరించటం మానాలి. జ్ఞాపకశక్తికి సాన పెట్టే 'క్విజ్' ప్రోగ్రాముల్లో తరుచు పాల్గొనటం మంచిది. ★

---

తడిసిన తారు రోడ్డు నల్ల త్రాచులా మెలికలు తిరుగుతూంది.

రామం స్పీడు పెంచాడు.

"అయిదు నిమిషాలు కళ్ళు మూసుకుంటే — మెదక్ దాటిపోదాం!" అన్నాడు.

"మీరుమాత్రం మూసుకోబోకండి. అసలు ఈ జన్మలో దాటం!" జోక్ చేసినట్టుగా ఫక్కున నవ్వింది సరస్వతి.

స్టీరింగ్ వదిలేసి రెండు చేతులూ బారచాచి పెద్దగా నవ్వసాగాడు రామం.

"సో! సరస్వతిగారూ! వెళ్ళిపోదాం నిజాంసాగర్?" శేఖరం అడిగాడు.

నాకు వాళ్ళ మాటలు అసహ్యాన్నే కలిగిస్తుండగా, ఎప్పుడో పది సంవత్సరాల క్రితం ఓ కాంట్రాక్టు విషయంలో రెండు నెలలు గడిపిన మెదక్ టౌన్ నా మదిలో మెదులుతూంది. ఆ రోడ్లు, ఆ ఇళ్ళు, ఆ అపూర్వమైన చారిత్రాత్మక చర్చి ...

సరస్వతి భర్త పేరేమిటో తెలుసుకోవా లనిపించింది. అప్పుడు నేనున్న కొద్ది కాలంలోనే ఇక్కడున్న పెద్ద పెద్ద వ్యక్తులందరితోటీ ఏదో విధంగా పరిచయమైంది.

ఎక్కువగా సాయంత్రంపూట క్లబ్‌లో పేకాట టేబుల్ ముందు కలుస్తుండేవాళ్ళం.

నేను ఆమె వైపు తిరుగుతుండగానే సరస్వతి డోర్ హాండిల్‌మీద చేయి వేసి నొక్కుతూ, "రామంగారూ! ఒక్క క్షణం కారు ఆపుతారా?" అన్నది.

"మెసేజ్ ఏమైనా ఇంటికి పంపుతారా?"

"ఎ సెకండ్!"

రామం సడన్ బ్రేక్ వేసినట్లుగా కారు ఆపాడు.

"థాంక్యూ, జంటిల్‌మన్, ఫర్ యువర్ కైండ్ హెల్ప్ ... థాంక్యూ!" మెరుపులా దిగి డోర్ మూయబోతూ వంగి లోపలకు చూస్తూ అన్నది.

ఆమె ఆ ప్రవర్తనతో నాలో నాకు సంతోషమూ, ఆమె మీద గౌరవమూ నన్ను నన్నులా నిలవనీయలేదు. ఊపిరాడనీయలేదు.

నేను ఆమెవైపే వంగుతూ, "మీ వారి పేరు తెలుసుకోవచ్చా?" అని ఆనందంగా అడిగాను.

"పేరేదైతేనేం...మీలాంటి ఒకరు... బై బై! థాంక్యూ!" పెదిమ విరుస్తూ ఫక్కున నవ్వి, మా ముఖాల మీద చాచి కొడుతున్నట్లుగా డోరు వేసింది.

ఆమె పెదిమ విరుపులో ఏదో అర్థం గోచరించగా — తన భర్త గురించి, ఆమె చెప్పినదంతా నిజమేనా అనిపించింది నాకు.

కాదు — అన్నట్లుగా ఓ మెరుపు.

అవ్వకుండా ఉంటే ఎంత బాగుంటుందీ అన్న ఓ ఆలోచన.

తరవాత నా మనస్సు నన్ను నిజాంసాగర్‌ని గురించే ఆలోచించనీయలేదు.

నిరాశగా ఓలాపడిపోయి, నోళ్ళు తెరుచుకుని చూస్తున్న శేఖరం, రామంలను ఈ ప్రపంచంలోకి లాగి, "రామం! కారు వెనక్కి తిప్పరాదూ — ఇంటికి వెళ్ళిపోదాం!" అన్నాను.

శారద నా గురించి ఎంతగా బాధపడుతున్నదో?

నేను శారద మనస్సును ఎందుకు టీజ్ చేయాలి? ★